# నవభూమి హైదరాబాద్

28 మార్చి ,2025 శుక్రవారం | పేజీలు:8

www.epaper.navabhoomi.in


# డి పోచంపల్లి సబ్ స్టేషన్‌లో ఏసీబీ దాడులు

❑ లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుపడ్డ ఎఈ సురేందర్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ - మార్చి 27:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మునిసిపల్ పరిధి డి.పోచంపల్లి ఎలక్ట్రిక్ ఏఇ సురేందర్ రెడ్డి ఏసిబి ఎసిబికి పట్టు బడ్డారు. వినియోగ దారుని నుండి 30,000/- ముప్పై వేలు లంచం తీదుకొంటూ దొరికిన ఏఇ ఎసిబి డిఎస్పీ శ్రీధర్ ఆద్వర్యంలో ఏ.సి.బి దాడులుప్రగతి నగర్ కి చెందిన ప్రసాద్ అనే వ్యక్తి తన గృహ సముదాయ11కేవి లైన్‌ను మార్చడానికి మరియు ఫిర్యాదుదారుడి భవనానికి కేబుల్ వేయడానికి పని అంచనా వేయడానికి రూ. 30,000/- లంచం డిమాండ్ చేసినప్పుడు అవినీతి నిరోధక శాఖ అధికారులను సంప్రదించిన భాదితుడు.ఫిర్యాదు స్వీకరించి ఎసిబి, సిటీ రేంజ్ యూనిట్ దాడులు చేసిలంచం మొత్తాన్ని ఏఇ నుండి స్వాధీనం చేసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## పాస్టర్ ప్రవీణ్‌కు అంతిమ వీడ్కోలు

భారీగా తరలివచ్చిన జనం..నివాళులర్పించిన అనిల్ బ్రదర్,పాల్ 4




# అంతర్రాష్ట్ర నిందితుడిని అరెస్టు

❑ అరెస్టు చేసిన కెపిహెచ్‌బి పోలీసులు

❑ 6 ల్యాప్ టాప్ లు, సెల్ ఫోన్లు స్వాధీనం

❑ కూకట్‌పల్లి ఏసిపి శ్రీనివాసరావు వెల్లడి



**కూకట్ పల్లి, మార్చి 27, (నవభూమి ప్రతినిధి) :** వరుస దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర నిందితుడిని కేపీహెచ్ బీ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ రాజశేఖర్ రెడ్డి తో కలిసి కూకట్ పల్లి ఏసీపీ శ్రీనివాస్ రావు నిందితుడి వివరాలను వెల్లడించారు. తమిళనాడుకు చెందిన జీవ గణేశన్ (26) ఓ మేసన్‌గా పని చేసేవాడు. అయితే, పెద్దగా ఆదాయం రావట్లేదని తన స్నేహితుడు కుమార్‌కు చెప్పగా, అతడు ముంబై వెళ్లాలని సూచించాడు.

అక్కడకు వెళ్లిన గణేశన్, కుమార్ నుంచి దొంగతనాల పాఠాలు నేర్చుకున్నాడు. వారు కలిసి ముంబైలో ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్లను దొంగిలించి, రాజేందర్ అనే వ్యక్తికి విక్రయించేవారు. తర్వాత గణేశన్ హైదరాబాద్‌కు వచ్చి, ఇక్కడ కూడా తలదాచుకునేందుకు అనువుగా ఉందని భావించి, నైట్ టైమ్‌లో ఖాళీ ఇళ్లను టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడుతున్నాడు. ఈ క్రమంలో కే పి హెచ్ బి కాలనీ, మియాపూర్ స్టేషన్ పరిధిలో విద్యార్థులు, ఉద్యోగులు ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో లాప్టాప్ లను దొంగతనం చేయటం ఆరంభించాడు. వాటిని అమ్మేసి జల్సాలకు డబ్బులు వినియోగించేవాడు. దీనిలో భాగంగా కేపి.హెచ్.బి కాలనీ లోని ఫేజ్ 1, 7 లో వరుస దొంగతనాలకు పాల్పడడంతో బాధితుల ఫిర్యాదు మేరకు కెపిహెచ్బి పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. కాగా గురువారం ఉదయం పెట్రోల్ బంకు సమీపంలో అనుమానాస్పందంగా తిరుగుతుండగా నిందితుడని అదుపులోకి తీసుకుని విచారించారు. నేరం ఒప్పుకున్న నిందితుడి వద్ద నుండి 6 ల్యాప్టాప్స్ తో పాటు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును బాలానగర్ డివిజన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ సురేష్ కుమార్ పర్యవేక్షణలో ఛేదించారు. ఎస్ హెచ్ రాజశేఖర్ రెడ్డి, డిఐ, రవికుమార్, డి.ఎస్.ఐ, అబ్దుల్ సమద్, ఇతర పోలీసు సిబ్బంది సమిష్టిగా పని చేశారు. నిందితుడిని పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించిన సిబ్బందిని డిసిపి సురేష్ కుమార్ అభినందించారు. నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.

# శేరిలింగంపల్లిలో వీధి దీపాలు లేక అంధకారం

❑ ముంబాయి హైవేకు ఉత్తరం వైపు రోడ్లను అభివృద్ధి చేయాలి

❑ పారిశుద్ధ్య కార్మికుల ఖాళీల భర్తీ ప్రక్రియను పునరుద్ధరించాలి

❑ అసెంబ్లీలో గొంతెత్తిన పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి- నవభూమి ప్రతినిధి, మార్చి27:** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో పెండింగులో ఉన్న రోడ్ల విస్తరణ పనులు, పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు, వీధి దీపాల మరమ్మతులు, పారిశుద్ధ్య కార్మికుల సమస్యలపై పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అసెంబ్లీ వేదికగా మాట్లాడారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అసెంబ్లీలో గొంతెత్తారు. దేశంలోనే పెద్దదైన శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ముంబాయి జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న ప్రాంతంలో ఒక వైపు రోడ్లు పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందగా మరోవైపు ఎక్కడి ఒక్కడే ఉండిపోయాయని స్పీకర్ దృష్టికి తీసుకెళ్లారు. సీఎం రేవంత్ రెడ్డి గచ్చిబౌలి ప్రాంతానికి రూ.1650 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను అని అన్నారు. ముంబాయి జాతీయ రహదారికి ఉత్తరం వైపు గల రోడ్లకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఉషా ముళ్ళపూడి రోడ్డు, జెఎన్టీయు నుండి ప్రగతి నగర్ వరకు రోడ్డు విస్తరణ, ఫ్లై ఓవర్ నిర్మాణం, నిజాంపేట రోడ్డు, గంగారాం హనుమాన్ దేవాలయం నుండి అపర్ణ వరకు నిర్మిచే లింక్ రోడ్లను అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. అత్యధిక జనావాసం కలిగిన ఈ ప్రాంత పెండింగ్ రోడ్లపైన సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నిధులు మంజూరు చేసి అభివృద్ధికి సహకరించాలని కోరారు.

దాదాపు నాలుగు దశాబ్దాలుగా పరిసరాలను పరిశుభ్రం చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం, వారి సమస్యలను పరిష్కరించాలని పరిష్కరించాలన్నారు. పారిశుద్ధ్య కార్మికుల సమస్య తీవ్రంగా ఉందని ఒక సర్కిల్ లో 550 మంది కార్మికులు ఉంటే 200 నుండి 250 మాత్రమే పనిచేస్తున్నారని, శేరిలింగంపల్లి, చందానగర్, కూకట్ పల్లి సర్కిళ్లలో ఎక్కడా 50 శాతం మించి నిజమైన నిర్వర్తించడం లేదని అన్నారు. గతంలో రిటైర్మెంట్ అయినవారు, చనిపోయిన వారి కుటుంబాలలో ఒకరికి జోనల్ స్థాయిలో అవకాశం కల్పించేవారని, రెండు మూడు ఏళ్లుగా నిలిచిపోయాయని అన్నారు. ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సంబంధీకులను నియమించి పారిశుద్ధ్య సమస్యను మెరుగుపరచాలని ఎమ్మెల్యే గాంధీ కోరారు.

గత రెండు సంవత్సరాలుగా ఏర్పాటు చేసిన ఎల్ఈడి విద్యుత్ దీపాలు మరమ్మతులు చేసే నాధుడే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సీఎం రేవంత్ రెడ్డి రూ.20 కోట్ల రూపాయల నిధులు కేటాయించి కొత్త వీధి దీపాలను ఏర్పాటు చేయడంతో కొంత వ్యవస్థ మెరుగైందని అన్నారు. వేల కోట్లతో ఎల్ఈడి వ్యవస్థను ఏర్పాటు చేస్తే వాటిని బాగు చేసే విధానం లేకుండా పోయిందని, మరమ్మతులు చేసే వ్యవస్థను ఏర్పాటు చేసి వీధి దీపాలను మెరుగుపర్చాలని కోరారు. ఎలక్ట్రిసిటీ బోర్డు నుండి జిహెచ్ఎంసికి బదిలీపై వస్తున్న వారిలో ఎస్ఈ, డీఈ స్థాయి అధికారులే తప్ప ఏఈ స్థాయిలో ఒక్క అధికారి కూడా లేకపోవడంతో ఈ వ్యవస్థను పూర్తిగా మూసివేసే పరిస్థితి వచ్చిందని తెలిపారు. అన్ని ప్రాంతాలు అంధకారమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వీధి దీపాల వ్యవస్థను మెరుగుపర్చాలని ఎమ్మెల్యే గాంధీ సభాపతిని కోరారు. ఎమ్మెల్యే గాంధీ లేవనెత్తిన అంశాలను నోట్ చేసుకున్నామని, వాటిని పరిష్కరిస్తామని మంత్రి సీతక్క సమాధానం ఇచ్చారు

## విదేశాల్లో భారతీయులకు విస్తృత అవకాశాలు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి, మార్చి27:** భారతీయ విద్యార్థులకు విదేశీ విద్య సంస్థలో ముఖ్యంగా ఆస్ట్రేలియాలో విస్తృత అవకాశాలు ఉన్నాయని దక్షిణ ఆస్ట్రేలియా ప్రీమియర్ (ప్రభుత్వ అధినేత) పీటర్ మలినౌస్కస్ తెలిపారు. పరిశోధన ఆధారిత కోర్సుల ఫలితంగా వారిలో నైపుణ్యాలు పెరిగేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. వీసా నిబంధనలు కూడా కఠినంగా లేవని చెప్పారు. బుధవారం హైదరాబాద్లో నిర్వహించిన స్టడీ అడిలైడ్ సదస్సుకు ముఖ్య అతిథిగా వచ్చిన ఆయన మాట్లాడుతూ.. 'ఆస్ట్రేలి యాలో ఆర్అండ్, టెక్, సైన్స్, హాస్పిటాలిటీ, ఇంజినీరింగ్ విభాగాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయి. భారత విద్యార్థులు కొత్త అంశాలను తెలుసుకునేందుకు ఎంతో ఆసక్తి చూపుతారు'

# హయత్ నగర్ కోర్ట్ బార్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి 27 మార్చి-** రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ లోని కోర్టు బార్ అసోసియేషన్ నూతన కమిటీని గురువారం బ్యాలెట్ పద్దతిలో తమ ఓటు హక్కును వినియోగించుకొన్నారు. హయత్ నగర్ బార్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నికలో మొత్తం ఓటర్లు 91 మంది ఉండగా అందులో 88 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకొని ఎన్నికల్లో పాల్గొనడం జరిగింది..ఈ మేరకు కోర్టు ప్రాంగణంలో అడ్వకేట్లు బార్ అసోసియేషన్ కమిటీ హాల్ నందు తమఓటు హక్కును వినియోచ్చుకుని తమ గెలుపు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు,ఈ ఎన్నికలను ప్రత్యేక అధికారి పర్యవేక్షణలో కమిటీని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ ఎన్నికలల్లో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా ప్రభాకర్ , వైస్ ప్రెసిడెంట్ గా సతీష్, జనరల్ సెక్రెటరీగా నరేష్ , జాయింట్ సెక్రటరీగా అంజయ్య ,లైబ్రరీ సెక్రెటరీగా సైదులు,ట్రెజరర్ గా ఈశ్వర్,స్పోర్ట్స్ అండ్ కల్చర్ సెక్రటరీగా రాజేష్, మహిళా ప్రతినిధి గా సుమలత,ఈసీ మెంబర్లుగా గోపి శంకర్,జయసుధ దేవి, మేఘన, పద్మ, సాయి కృష్ణ, సాంబ శివుడుతో పాటు, శృతి ఎన్నికయ్యారు. నూతన కమిటీ సభ్యులను తోటి న్యాయవాదులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు

# మైనార్టీ సోదరులకు తెలంగాణలో ప్రజలందరూ మతసామరస్యంతో ముందుకు వెళ్తున్నారు: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్ నియోజకవర్గం నవభూమి ప్రతినిధి మార్చి 27-** శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో వైఎన్ఆర్ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రఫీ ఉద్దీన్ ఖాద్రి ఆధ్వర్యంలో ఇఫ్తార్ పార్టీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ప్రకాష్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఉపవాసం ఆచరిస్తూ భక్తిశ్రద్ధలతో రోజుకో 5 సార్లు నమాజ్ చేస్తారని తెలిపారు. రంజాన్ పండుగ, ఉగాది పండుగ వస్తున్న నేపథ్యంలో ఇరువర్గల ప్రజలు శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో మతసామరస్యంతో ముందుకు వెళ్తున్నారని తెలిపారు

# దమ్మపేట కోర్టు బార్ అసోసియేషన్, అధ్యక్షులుగా మారం సతీష్ కుమార్

**అశ్వారావుపేట టౌన్ మార్చి 27 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట కోర్ట్ నందు బార్ అస్సోసియేషన్ ఎలక్షన్స్ లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు లను ఎన్నుకోవడం జరిగింది. ఈ 2025-26 సంవత్సరంకి గాను దమ్మపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు గా అశ్వారావుపేట గ్రామానికి చెందిన మారం సతీష్ కుమార్ బాబు ప్రధాన కార్యదర్శిగా గొంది మురళి మోహన్, ఉపాధ్యక్షులుగా ముప్పిడి శ్యామ్ సుధాకర్, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# "హెూలిస్టిక్ ఎడ్యుకేషన్"కు మార్గదర్శకంగా హెచ్ఆర్డి పాఠశాల

- హెచ్ఆర్డి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రిన్సిపాల్ మాధురి
- ఘనంగా హెచ్ఆర్డి విద్యా సంవత్సర ముగింపు వేడుకలు

**ఇబ్రహీంపట్నం, మార్చి 27 (నవభూమి ప్రతినిధి):** విద్యా రంగంలో విశిష్టమైన సేవలను అందిస్తూ, హెూలిస్టిక్ ఎడ్యుకేషన్ కు నూతన మార్గదర్శకంగా నిలుస్తున్న హెచ్ఆర్డీ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ఈ విద్యా సంవత్సరాన్ని గొప్ప విజయంతో ముగించిందని హెచ్ఆర్డీ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రధానోపాధ్యాయురాలు మాధురి పేర్కొన్నారు. ఈ మేరకు హెచ్ఆర్డీ స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్స్ విద్యా సంవత్సర ముగింపు వేడుకలను పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో విద్య అనేది విద్యార్థుల ఫలితాలకు మాత్రమే పరిమితం కాదని, వారి మనో వికాసానికి, నాయకత్వ లక్షణాలకు, సమాజం కోసం మేలు చేయాలనే ఆలోచనకు పునాది వేయడమే అని అన్నారు. ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారం, విద్యార్థుల కృషి కలిసి ఈ విజయాన్ని సాధించేందుకు దోహదపడ్డాయని తెలిపారు. ఈ విద్యాసంవత్సరం పూర్తయినా, కొత్త ఆశయాలతో ముందుకు సాగేందుకు పాఠశాల సిద్ధంగా ఉందన్నారు. విద్య, క్రీడా, సాంస్కృతిక, సామాజిక సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు ప్రదర్శించిన అసాధారణ ప్రతిభ, ఈ పాఠశాల గొప్పతనాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. క్రీడా విభాగంలో విద్యార్థులు నియోజకవర్గ స్థాయి లో ప్రతిభ చాటారన్నారు. పాఠశాలలో నిర్వహించిన ఆంతరంగిక క్రీడా పోటీలు, సృజనాత్మక కార్యక్రమాలు విద్యార్థుల స్ఫూర్తిని మరింత పెంచాయని తెలిపారు. హెచ్ఆర్డీ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ సమాజానికి సేవ చేయడంలో ముందుంటుందని పేర్కొన్నారు. ఇంతటి ఘన విజయానికి తోడుగా నిలుస్తున్న పాఠశాల ఉపాధ్యాయ బృందానికి, బోధనేతర సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# వాకింగ్ చేస్తున్న వ్యక్తి మెడలో గొలుసు చోరీ

- చైన్ స్నాచింగ్‌కు పాల్పడింది ముగ్గురు మైనర్లే
- అరెస్టు చేసి జువైనల్ హెూమ్‌కు తరలింపు

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 27:** చైన్ స్నాచింగ్ కు పాల్పడిన ముగ్గురు మైనర్లను మియాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. చోరీ చేసిన బంగారు గొలుసును పోలీసులు స్వాధీనం చేసుకుని ఆ ముగ్గురు బాలురను జువైనల్ హెూంకు తరలించారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. నార్నె ఎస్టేట్ లగ్జూరియా రెసిడెన్సీ విల్లా నెంబర్ 75లో నివసిస్తున్న వ్యాపారి చొప్పారపు రాజా పూర్ణచందర్ రావు (56) 23వ తేదీ రాత్రి 8 గంటల సమయంలో వాకింగ్ చేసి తిరిగి వెళ్తున్నాడు. చంద్రబాబు నాయుడు గెస్ట్ హౌస్ సమీపంలో వెనుక నుండి ముగ్గురు మైనర్లు ద్విచక్ర వాహనంపై వచ్చి పూర్ణచందర్ రావు మెడలో నుండి గొలుసును లాక్కుని పారిపోయారు. బాధితుడు మియాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా ఇన్స్పెక్టర్ కె. క్రాంతి కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. సీసీఎస్, మియాపూర్ పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో నిందితులైన ముగ్గురు మైనర్లను అదుపులోకి తీసుకొని విచారించగా గొలుసు దొంగతనానికి పాల్పడింది తామేనని అంగీకరించారు. చందానగర్ లోని ఇందిరానగర్ లో నివసిస్తూ స్వీట్ షాపులో పనిచేస్తున్న వికారాబాద్ జిల్లాకు చెందిన 15 ఏళ్ల బాలుడు, పటాన్ చెరు సమీపంలోని ముత్తంగిలో నివసిస్తూ బేగంపేట ఎయిర్ పోర్ట్ క్యాంటీనులో పని చేస్తున్న యాదగిరిగుట్టకు చెందిన 17 ఏళ్ల బాలుడు, చందానగర్ లోని పాపిరెడ్డి కాలనీలో నివసిస్తున్న మహారాష్ట్రలోని పూణేకు చెందిన 15 ఏళ్ల పదో తరగతి విద్యార్థిని అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుండి మూడు తులాల బంగారు గొలుసును స్వాధీనం చేసుకొని జువైనల్ హెూంకు తరలించారు.

# అనుభవజ్ఞుడైన ఎమ్మెల్యే మల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

- యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు జమీర్ అహ్మద్
- జిహెచ్ఎంసి లో గెలిచిన ఏకైక ఎమ్మెల్యే మల్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, మార్చి 27 (నవభూమి ప్రతినిధి):** అపార అనుభవజ్ఞుడైన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి కేటాయించాలని యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు జమీర్ అహ్మద్ పార్టీ అధిష్టానాన్ని కోరారు. గురువారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ పదేళ్ళ బీఆర్ఎస్ హయాంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని ఆందోళన వ్యక్తం చేశారు. నియోజకవర్గం సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని అన్నారు. హైదరాబాద్ నగరానికి కూత వేటు దూరంలో ఉన్నా అభివృద్ధికి ఈ ప్రాంతం ఆమడ దూరంలోనే ఉందని చెప్పారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం గత పదేళ్లలో నియోజకవర్గం అభివృద్ధికి పాలకులు చొరవచూపకపోవడం సిగ్గు చేటన్నారు. స్వర్గీయ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి పాలనలో జరిగిన అభివృద్ధి మాత్రమే నేటికీ కనిపిస్తుందని చెప్పారు. గత పాలకులు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలం అయ్యారని దుయ్యబట్టారు. ఇబ్రహీంపట్నం అభివృద్ధి కేవలం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డితోనే సాధ్యమని, ఆయన పట్ల విశ్వాసంతో నియోజకవర్గ ప్రజలు భారీ మెజారిటీతో విజయాన్ని కట్టబెట్టారని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధిష్టానం దీనిని గుర్తించి వెంటనే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మంత్రి పదవి ఇస్తే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి మంచి పట్టు వస్తుందని అన్నారు. జిల్లా నుండి మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి కేటాయించి జిల్లా ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని కోరారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఆలోచించి మంత్రిగా అవకాశం కల్పించి ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని ఆయన అధిష్ఠానాన్ని కోరారు

# జై బాపు-జై భీమ్-జై సంవిధాన్ సన్నాహక సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్-(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని ఆదర్శనగర్ కమిటీ హాల్ లో 126 డివిజన్, జగద్గిరిగుట్ట, 127 డివిజన్, రంగారెడ్డి నగర్ అధ్యక్షులకు,పార్టీ నాయకులకు ఏర్పాటు చేసిన జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ సన్నాహక సమావేశం లిమాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూజై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమం ద్వారా కాలనీలలో పాదయాత్రలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నియోజకవర్గంలో ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త భాగస్వామ్యం కావాలని కోరారు. లోఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సిరెడ్డి భూపతిరెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి మరియు డివిజన్ అధ్యక్షులు,పార్టీ నాయకులు, మహిళ అధ్యక్షులు పాల్గొన్నారు

# రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ, శేరి సతీష్ రెడ్డిలు





**కూకట్ పల్లి, మార్చి 27, నవభూమి ప్రతినిధి:** పవిత్ర రంజాన్ మాస ఉపవాస దీక్షలను పురస్కరించుకొని ముస్లిం సోదరులకు కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ, కూకట్ పల్లి మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి లు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు గురువారం బేగంపేటలోని అభిషేక్ అడప ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్వే సత్యనారాయణ మాట్లాడుతూ ముస్లిం సోదరులు పవిత్రంగా భావించే రంజాన్ పండుగ ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని అన్నారు. రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే సంజీవరావు, సీనియర్ నాయకులు మేకలు మైకేల్, దేవ సహాయం, రేష్మ, కంటెస్టెడ్ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, హౌసిటోచర్, బేగంపేట్ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యువకులు భారీ ఎత్తున ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

# కొంపల్లిలో సిసి రోడ్డు పనులను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు కొలను హనుమంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ - మార్చి 27:(నవభూమి ప్రతినిధి)** ఈరోజు కొంపల్లి మున్సిపాలిటీ జయభేరి పార్క్ బాలాజీ హైట్స్ అపార్ట్మెంట్ నుండి అమర్ తేజ అపార్ట్మెంట్ వరకు సుమారు 27 లక్షల రూపాయల మున్సిపల్ నిధులతో సి సి రోడ్డు నిర్మాణ పనులను కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హనుమంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు ఈ యొక్క కారిక్రమంలో కొంపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బైరి ప్రశాంత్ గౌడ్ , మాజీ సర్పంచ్ జమ్మి దేవేందర్,మాజీ ఉప్ప సర్పంచ్ అన్నారం గోపాల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆదిరెడ్డి మోహన్ రెడ్డి,జిల్లా లేబర్ సెల్ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, కావాలి గోపాల్ మాజీ వార్డ్ మెంబర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాధవి గోపాల్ రెడ్డి,మాజీ కో ఆప్షన్ మెంబర్ షాక్ ఇబ్రహీం , అశోక్ రెడ్డి, పూర్ణచందర్ రావు , ఉపేందర్ రెడ్డి, అంజి ముదిరాజ్ ,నవీన్ ముదిరాజ్ , కాలనీ వాసులు గొర్రె వెంకట్ రెడ్డి ప్రశాంత్ రెడ్డి ,దయాకర్ గుప్తా తదితరులు పాల్గొనారు

## కెటిపిఎస్ 7వ దశ క్రీడాకారులను అభినందించిన, చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్‌బాబు

**పాల్వంచ మార్చి 27 నవభూమి ప్రతినిధి:** భూపాలపల్లి లో గల కేటీపీపీ లో ఇటీవల జరిగిన టీజీ జెన్కో ఇంటర్ ప్రాజెక్ట్ షటిల్ బాడ్మింటన్, క్రికెట్ టోర్నమెంట్ లో అత్యుత్తమ ప్రతిభ ను కనపర్చిన కె టి పి ఎస్ ఏడవ దశ క్రీడాకారులను గురువారం తన ఛాంబర్ లో చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ బాబు, ఎస్ఈ సివిల్ ఎస్ యుగపతి అభినందించారు.

# సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల ఉపాధ్యాయుడికి ఓయు గౌరవ డాక్టరేట్

■ డాక్టరేట్ పొందిన సైదాన్‌కు అభినందనల వెల్లువ





**ఇబ్రహీంపట్నం, మార్చి 27 (నవభూమి ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం సమీపంలోని వినోభనగర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకుడు డి సైదాన్ కు ఉస్మానియా యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో గౌరవ డాక్టరేట్ లభించింది. "ఎన్ ఏఫిసియంట్ బ్రెయిన్ ట్యూమర్ క్లాసిఫికేషన్ ఫ్రమ్ ఎం ఆర్ఐ ఇమేజెస్ యూసింగ్ డీప్ లెర్నింగ్ మోడల్స్" అనే అంశం పై రిటైర్డ్ ప్రొఫెసర్ పీ ప్రేమచంద్, సిఎస్ఈ డిపార్ట్మెంట్ హెడ్ ప్రొఫెసర్ పివి సుధ ఆధ్వర్యంలో ప్రయోగాత్మక పరిశీలన గ్రంథాన్ని విశ్వవిద్యాలయానికి ఆయన అందజేశారు. విశ్వ విద్యాలయం అధికారులు సమగ్ర పరిశీలన చేసి సైదాన్ కు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ డాక్టర్ ప్రదీప్ కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ శేఖర్ బాబు, డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ మారగోని వెంకటేశం, వివిధ విభాగాల అధిపతులు, డైరెక్టర్లు, తోటి అధ్యాపకులు సైదాన్ ను గురువారం అభినందించారు. అనంతరం డాక్టర్ సైదాన్ మాట్లాడుతూ డాక్టరేట్ పొందడం ఆనందంగా ఉందని, డాక్టరేట్ పొందేందుకు సహకరించిన సిద్ధార్థ యాజమాన్యానికి, తోటి ఉపాధ్యాయులకు, కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. తను ఎంచుకున్న రంగంలో రాణించేందుకు ఈ డాక్టరేట్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.

# ఇంటి పన్నులను తక్షణమే తగ్గించాలి అని రిలే నిరాహార దీక్ష

■ తెలంగాణలో ఎక్కడ లేని విధంగా పన్నులు పెంచిన మీర్పేట్ మున్సిపల్



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి 27-** మార్చి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పెంచిన ఇంటి పనులను తక్షణమే తగ్గించాలి అని రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు అధ్యక్షులుగా బిక్షపతి చారి ముఖేష్ ముదిరాజ్ లు నిర్వహించారు, ముఖ్య అతిథులుగా బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే అందెల, శ్రీరాములు హాజరై వారు మాట్లాడుతూ, కాంగ్రెస్,ప్రభుత్వం పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ,,ఇంటి పన్నులను రెట్టింపు చేసి వసూలు చేయడం,ప్రజలను ఇబ్బందులకు,,గురి చేయడం మానుకోవాలి, లేకుంటే పెద్ద ఎత్తున ధర్నాలు చేయాల్సిన అవసరం వస్తుంది అని హెచ్చరించారు. కొలను శంకర్ రెడ్డి మాట్లాడుతూ, అభివృద్ధి చేయలేని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం, కేవలం,పన్నులు, పెంచే ఆలోచన మీర్పేటలోనే ఎందుకు రెట్టింపు చేశారు. సమాధానం చెప్పాలి, లేకుంటే ఎంత పెద్ద కార్యక్రమానికైనా, శ్రీకారం చుడతాము అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కీసర గోవర్ధన్ రెడ్డి, పెండాల నరసింహ, కోడూరు సోమేశ్వర్, శ్రావణ్ లీలా,రవి, నాయక్, కృష్ణారెడ్డి, విజయలక్ష్మి, అరుణ, ప్రభాకర్, రెడ్డి,అర్పిత, రజిని,ఇంద్రావతి, రవి నాయక్,,తిరుపతి రెడ్డి, మల్లికార్జున్, కాశీరాం వేణుగోపాల్ రెడ్డి, బొక్క నరసింహారెడ్డి, దేవేందర్ రెడ్డి, మద్ది రాజశేఖర్ రెడ్డి,కృష్ణారెడ్డి, ఆదినారాయణ రెడ్డి,సత్తయ్య, సుధాకర్, కిషోర్,రవి, గౌరీ, శంకర్,మీర్పేట్,పరిధిలోని బిజెపి, పార్టీ,నాయకులు, కార్యకర్తలు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# క్రీడలు విద్యార్థులలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తాయి

- ■ జేఎన్టీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వెంకటేశ్వరరావు
- ■ ప్రయత్నించకపోవడం కంటే ప్రయత్నించి ఓడిపోవడమే మేలు
- ■ జేఎన్‌టియుహెచ్‌లో ఘనంగా ముగిసిన ఖో-ఖో, కబడ్డీ వైస్ ఛాన్సలర్ ట్రోఫీ
- ■ విజేతలకు బహుమతులు అందించిన జేఎన్టీయూ రిజిస్ట్రార్, కూకట్ పల్లి ఏసీపీ శ్రీనివాసరావు, సిఐ రాజశేఖర్ రెడ్డిలు





**కూకట్‌పల్లి, మార్చి 27, (నవభూమి ప్రతినిధి) :** క్రీడలు విద్యార్థులలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తాయని జేఎన్టీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వెంకటేశ్వరరావు అన్నారు. జేఎన్టీయూ హైదరాబాద్ స్పోర్ట్స్ ఇండోర్ స్టేడియంలో రెండు రోజుల పాటు జరిగిన ఖో-ఖో, కబడ్డీ వైస్ ఛాన్సలర్ ట్రోఫీ ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జేఎన్టీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వెంకటేశ్వరరావు, కూకట్ పల్లి ఏసీపీ శ్రీనివాసరావు, కేపీహెచ్‌బీ సి ఐ రాజశేఖర్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గెలుపు-ఓటములు సహజమే, కానీ ప్రయత్నించకపోవడం కంటే ప్రయత్నించి ఓడిపోవడమే మేలు అని తెలిపారు. క్రీడలు విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంచి మానసిక ఒత్తిడిని తొలగిస్తాయన్నారు. క్రీడాకారులకు ఆల్ ఇండియా స్పోర్ట్స్ కోటా ద్వారా గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగాల్లో అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. ఖో-ఖో (పురుషులు): జేఎన్టీయూహెచ్ హైదరాబాద్ (ప్రథమ), సిఎంఆర్ సెట్ మేడ్చల్ (ద్వితీయ), ఖో-ఖో (బాలికలు): జి. నారాయణమ్మ కాలేజ్ (ప్రథమ), సిఎంఆర్ టెక్నికల్ క్యాంపస్ మేడ్చల్ (ద్వితీయ), కబడ్డీ (పురుషులు): వి.జె.ఐ.టి కాలేజ్ (ప్రథమ), ఎంఎల్ఆర్ఐటీ కాలేజ్ (ద్వితీయ), కబడ్డీ (బాలికలు): ఐఏఆర్ఈ కాలేజ్ (ప్రథమ), విజేఐటి కాలేజ్ (ద్వితీయ) బహుమతులు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో జేఎన్టీయూ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ ప్రొఫెసర్ ఎన్.ఎస్. దిలీప్, ఫిజికల్ డైరెక్టర్ నల్లగొండ అశోక్, కే. ఫణి కుమార్, సైబరాబాద్ బిల్డర్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ, కెపిహెచ్బి ఎస్ఐ శ్రీలత రెడ్డి పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందుకు హాజరైన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గాదె శివ చౌదరి





**కూకట్‌పల్లి, మార్చి 27, నవభూమి ప్రతినిధి:** రంజాన్ మాస ఉపవాస దీక్షలను పురస్కరించుకొని గురువారం అభిషేక్ అడపా, గౌసుద్దీన్ ఆధ్వర్యంలో బేగంపేటలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గాదె శివ చౌదరి హాజరయ్యారు. ఈ సందర్భంగా శివ చౌదరి మాట్లాడుతూ ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా భావించి రంజాన్ పండుగను ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని అన్నారు. ముస్లిం సోదరులకు ఖర్జూరలతో ఉపవాస దీక్షను విరవింపచేస్తూ, వారికి రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు.

## నవరంగ్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

### 29వ తేదీ సాయంత్రం 5:30 గంటలకు నవరంగ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు షేక్ జలీల్ వెల్లడి



**ఖైరతాబాద్ మార్చి 27( నవభూమి ప్రతినిధి)-** పెదవడ్లపూడి గ్రామం, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా నవరంగ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జరుగును...నవరంగ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు షేక్ జలీల్ వెల్లడించారు...ఈ ఇఫ్తార్ విందుకు ముస్లిం సోదరులందరూ, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, అధ్యక్షులు, వ్యాపార సంస్థల అధినేతలు, ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్, మీడియా ప్రతినిధులు, కెమెరామెన్లు , నవరంగ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, షేక్ జలీల్ అభిమానులు పాల్గొనాలని, ఈ ఇఫ్తార్ విందుకు వచ్చిన వారిలో అవసరమైన వారికి మక్కా నుండి తెచ్చిన ఆబే జమ్ జమ్ (పవిత్ర జలం ) అందజేస్తామని అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జలీల్ విజ్ఞప్తి చేశారు. మహమ్మద్ ప్రవక్త సూక్తులు, సందేశాలపై దైవ దూతలు చేత ప్రత్యేక ఖవాలి కార్యక్రమం జరుగును. రంజాన్ పవిత్ర దినం సందర్భంగా రంజాన్ విశిష్టత, ప్రత్యేక ప్రార్థనలు చేయటం జరుగుతుందని జలీల్ తెలిపారు

## ఈనెల 31 లోపు ఆస్తి పన్నులు చెల్లించాలి

**రామకృష్ణాపూర్- నవభూమి-** క్యాతనపల్లి మున్సిపాలిటీ ప్రజలు 2024-25 సంవత్సరపు ఆస్తి పన్నులు ఈ నెల 31 లోపు చెల్లించాలని, బకాయిల వడ్డీ పై 90% వడ్డీ మాఫీ చేయడం జరుగుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ జి రాజు పేర్కొన్నారు.వడ్డీతో కలిపి పూర్తిగా చెల్లించిన వారికి, వచ్చే ఆర్థిక సంవత్సరానికి ఆస్తి పన్నులో సర్దుబాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ అవకాశమును సద్వినియోగం చేసుకొని వన్ టైం సెటిల్మెంట్ పథకం ద్వారా ఆస్తి పన్ను బకాయిలను చెల్లించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గడువు లోపున ఆస్తి పన్నులు చెల్లింపులు చేయనిచో తెలంగాణ పురపాలక చట్టం 2019 నందలి సెక్షన్ 87 ప్రకారం మీ యొక్క ఆస్తులను జప్తు చేయటం జరుగుతుందని తెలిపారు

## అతిపెద్ద స్టార్‌కాస్ట్, టాటా ఐపిఎల్

# అతిపెద్ద ప్రదర్శనను ఆవిష్కరించిన జియోస్టార్

**ఖైరతాబాద్ మార్చి27 (నవభూమి ప్రతినిధి)-** దీని కంటే పెద్దది ఏదీ లేదు! - అతిపెద్ద స్టార్‌కాస్ట్ మరియు టాటా ఐపిఎల్ అతిపెద్ద ప్రదర్శనను ఆవిష్కరించిన జియోస్టార్ మొట్టమొ దటిసారిగా, 170 కంటే ఎక్కువ మంది నిపుణులను ఒకే చోటకు తీసుకు వచ్చిన టాటా ఐపిఎల్వ్యక్షకులు ఎంచుకోవడానికి లీనియర్ టీవీ మరియు డిజిటల్‌లో 25 కంటే ఎక్కువ ఫీడ్‌లు మార్క్స్ వ్యూ, లైవ్ ఆడియో డిస్క్రిప్టివ్ మరియు ఇండియన్ సైన్ లాంగ్వేజ్ ఫీడ్ మొదటిసారిగా డిజిటల్‌లో టాటా ఐపిఎల్ లో కనిపించనుంది ఏబీ డివిలియర్స్, కేన్ విలియమ్సన్, షేన్ వాట్సన్, వీరేంద్ర సెహ్వాగ్, సురేశ్ రైనా, హర్భజన్ సింగ్, శిఖర్ ధావన్, అనిల్ కుంబ్లే, మార్క్ బౌచర్, మాథ్యూ హెడెన్, మైకేల్ క్లార్క్, సునీల్ గవాస్కర్, అజయ్ జడేజా, నవజ్యోత్ సింగ్ సిద్ధు, ఆకాష్ చోప్రా, అంబటి రాయుడు , కేదార్ జాదవ్ , ఝులన్ గోస్వామి, మిథాలీ రాజ్ ప్రముఖ భోజ్‌పురి నటుడు రవి కిషన్ స్టార్-స్టడెడ్ ప్యానెల్‌లో భాగంగా ఉండనున్నారు. జియోస్టార్ ఇప్పటివరకు అతిపెద్ద టాటా ఐపిఎల్‌ను తీసుకు రావటంతో అభిమానులు , వీక్షకులకు ఆహ్లాదకర మైన వినోదం అందుబాటులోకి వచ్చింది. భారతదేశానికి ఇష్టమైన స్పోర్టింగ్ కార్నివాల్‌కు 18 ఏళ్లు నిండడానికి 24 గంటల కంటే ముందే, జియోస్టార్ లీనియర్ టీవీ డిజిటల్‌లో 12 భాషల్లో 250 ఫీడ్‌లతో మునుపెన్నడూ చూడని ప్రదర్శనను సమర్పిస్తోంది, 170 మందికి పైగా నిపుణులు టాటా ఐపిఎల్ లో కనిపించనున్నారు, ఇందులో భారతదేశం ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఐపిఎల్ ఛాంపియన్‌లు, ప్రపంచ కప్ విజేతలు ఉన్నారు. టీవీలో, ఇంగ్లీష్ ఫీడ్‌తో పాటు, ఈ నెట్‌వర్క్ జియోస్టార్ నెట్‌వర్క్‌లో హిందీ, తమిళం, తెలుగు కన్నడలో కవరేజీని అందిస్తుంది, అయితే డిజిటల్‌లో, 18వ సీజన్ ఇంగ్లీష్, హిందీ, మరాఠీ, హర్యాన్వి, బెంగాలీ, భోజ్‌పురి, తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం, గుజరాతీ పంజాబీ వంటి 12 భాషలతో సహా 16 ఫీడ్‌లలో ప్రత్యక్ష ప్రసారం చేయబడుతుంది. భాషా ఎంపికలతో పాటు, జియోహాట్ స్టార్ లో ప్రత్యక్ష ప్రసారాన్ని మల్టీ-క్యామ్ ఫీడ్‌లు, హ్యాంగౌట్ ఫీడ్, యువ ప్రేక్షకులు కుటుంబ సభ్యుల కోసం రూపొందించిన 'మోటు పట్లూ ప్రెజెంట్ సూపర్ ఫండే' అనే పేరుతో రూపొందించబడిన వినూత్నమైన ఫీడ్ అందించబడుతుంది. "టాటా ఐపిఎల్ 2025 కోసం మేము సమీకరించినది ఒక అద్భుతం కంటే తక్కువ కాదు. ఇది 18వ సీజన్, ఇది మొదటి-తరహా -ఆవిష్కరణలు , అత్యున్నత ప్రతిభ మిలియన్ల మంది భారతీయులను ఏకం చేసే ప్రెజెంటేషన్‌తో అలంకరించబడిన వేడుకలకు అర్హమైన మైలురాయి. ఈ లీగ్ దేశానికి తీసుకువచ్చే శక్తి , ఉత్సాహానికి మా ప్రయత్నాలు సరిపోతాయి" అని జియోస్టార్ - క్రీడా ప్రతినిధి అన్నారు. మునుపెన్నడూ చూడని అవతార్‌లో, ప్రపంచంలోని అత్యంత నిష్ణాతులైన బ్యాట్స్‌మెన్‌ల లో ఒకరైన అత్యంత ఇష్టపడే గ్లోబల్ ఫిగర్, కేన్ విలియమ్సన్ టాటా ఐపిఎల్ లో వ్యాఖ్యాతగా మరియు నిపుణుడిగా తన అరంగేట్రం చేస్తున్నారు. ఆరెంజ్ క్యాప్‌ను గెలుచుకున్న మొదటి న్యూజిలాండ్ ఆటగాడు ,2సార్లు టాటా ఐపిఎల్ ఛాంపియన్‌గా గత సీజన్ వరకు గుజరాత్ టైటాన్స్‌తో ఆడాడు. ఐపీఎల్ ఛాంపియన్ షేన్ వాట్సన్, ముంబై ఇండియన్స్ మాజీ హెడ్ కోచ్ మార్క్ బౌచర్, అతని సహచరుడు , రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐకాన్ ఏబీ డివిలియర్స్, పంజాబ్ కింగ్స్ మాజీ మెంటర్ వీరేంద్ర సెహ్వాగ్, పంజాబ్ కింగ్స్ మాజీ కెప్టెన్ శిఖర్ ధావన్, చెన్నై సూపర్ కింగ్స్ మాజీ స్టార్ సురేశ్ రైనా , ఇటీవలి వరకు అగ్ర ఫ్రాంచైజీలతో డ్రెస్సింగ్ రూమ్‌ను పంచుకున్న కీలక సభ్యుల నుండి అభిమానులకు లోపలికి ప్రవేశం కల్పించాలనే జియోస్టార్ కీలక ప్రతిపాదనను ఇది మరింత లోతుగా చేస్తుంది.

# పాస్టర్ ప్రవీణ్‌కు అంతిమ వీడ్కోలు

**నల్లకుంట-నవభూమి:** క్రైస్తవ మత బోధకుడు ప్రవీణ్ పగడాల అంతిమ కార్యక్రమాలు సికింద్రాబాద్‌లో జరిగాయి. ప్రవీణ్ పగడాల భౌతికకాయాన్ని సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ సమీపంలోని క్రైస్తవ శ్మశాన వాటికలో గురువారం సాయంత్రం ఖననం చేశారు. ఏపీలోని రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం అనంతరం ప్రవీణ్ పగడాల మృతదేహం గురువారం తెల్లవారుజామున సికింద్రాబాద్‌లోని సెంటినరీ బాప్టిస్ట్ చర్చికి వచ్చింది. ప్రవీణ్ పగడాలకు తుది వీడ్కోలు పలికేందుకు పెద్దసంఖ్యలో ప్రజలు, క్రైస్తవ బోధకులు చర్చికి తరలివచ్చారు. బ్రదర్ అనిల్, కేఏ పాల్, మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వర్‌రావు, మైనంపల్లి హనుమంతరావు తదితర ప్రముఖులు కూడా ప్రవీణ్ భౌతికకాయానికి నివాళి అర్పించారు. ఇక, ప్రవీణ్ పగడాలకు నివాళు లర్పించిన ఆయన అభిమానులు.. వీవాంట్ జస్టిస్ అంటూ నినాదాలు చేస్తూ చర్చి బయట పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. పోలీసులు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. అనంతరం మధ్యాహ్నం ప్రవీణ్ పగడాల భౌతికకాయాన్ని ప్రత్యేక వాహనంలో స్మశానవాటికకు ఊరేగింపుగా తరలించి ఖననం చేశారు.

ఈ అంతిమ యాత్రలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. కాగా, తమకు ఎవరి మీద కోపం లేదని, తన భర్త ఆశయాలను కొనసాగిస్తామని పాస్టర్ ప్రవీణ్ పగడాల భార్య జెస్సీకా పగడాల విలేకరులతో అంటూ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ఇక, ప్రవీణ్ పగడాల మృతిని ప్రమాదంగా చిత్రీకరించేందుకు పోలీసులు యత్నిస్తున్నారని కేఏ పాల్ ఆరోపించారు. ప్రవీణ్ పగడాల మృతి అంశంపై కోర్టుకు వెళతానని ఆయన చెబుతుండగా ప్రవీణ్ భౌతికకాయం వద్ద ఉన్న క్రైస్తవ ప్రముఖులు పాల్ ప్రసంగాన్ని అడ్డుకున్నారు. ప్రవీణ్ పగడాల మృతికి కారకులను తక్షణమే అరెస్ట్ చేయాలని, మత విద్వేషాలను రెచ్చగొడుతున్న యూట్యూబ్ చానళ్లను కట్టడి చేయాలని క్రైస్తవ ధర్మప్రచార పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు జేరూసలెం మత్తయ్య ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలను కోరారు. కాగా, తన వ్యక్తిగత దర్యాప్తు మేరకు ప్రవీణ్‌ది ముమ్మాటికీ హత్యేనని, ప్రవీణ్ మృతదేహానికి హైదరాబాద్‌లో రీపోస్టుమార్టం చేయించాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కోరుతానని అమలాపురం మాజీ ఎంపీ హర్షకుమార్ అన్నారు.

# ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు దోహదం

■ **కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి**



**కూకట్‌పల్లి, మార్చి 27, (నవభూమి ప్రతినిధి) :** ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు చలి వేంద్రాలు ఎంతగానో దోహద పడుతాయని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. గురువారం కేపీహెచ్ బీ డివిజన్ మలేషియా టౌన్షిప్ ప్రక్కన వన్ సిటీ



అపార్ట్మెంట్ రోడ్డులో క్రాంతికుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో ఎండ తీవ్రతను తట్టుకునేందుకు చలివేంద్రాలు ఉపయోగ పడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకలమైఖేల్, దేవ సహాయం రవి, రాజు ముదిరాజ్, రేష్మ, శ్రీధర్ చారి, రామకృష్ణారెడ్డి, శేషగిరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు రక్త దానం చేసి ప్రాణదాతలు కావాలి

- కూకట్‌పల్లి నియోజకవర్గ కంటెస్టెంట్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్
- కెపిహెచ్బి కాలనీలో మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ప్రేమ్ కుమార్
- గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ 40వ పుట్టిన రోజు సందర్భంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు

**కూకట్‌పల్లి, మార్చి 27, (నవభూమి ప్రతినిధి) :** ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని కూకట్‌పల్లి నియోజకవర్గ కంటెస్టెంట్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ అన్నారు. గురువారం కెపిహెచ్బీ కాలనీ 3వ ఫేస్ (మంజీరా (లులూ) మాల్ ప్రక్కన) గల శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయం నందు అఖిల భారత రామ్ చరణ్ యువత నిర్వాహకులు సందీప్ ధనపాల్, అరవింద్ చెర్రీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథి గా ఆయనతో పాటు ఆల్ ఇండియా చిరంజీవి ఫ్యాన్స్ అధ్యక్షుడు, చిరంజీవి బ్లడ్ బ్యాంక్ మేనేజర్ రవణం స్వామి నాయుడులు హాజరై మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం వలన ఇతరులకు ప్రాణం పోసిన వారవుతారన్నారు. మెగాస్టార్ చిరంజీవి రక్త దానం, నేత్రదారం ద్వారా ఇతరులకి ప్రాణదానం చేయవచ్చని తెలిపారు. సేవా దృక్పథంతో చిరంజీవి బ్లడ్ బ్యాంక్ ని ప్రారంభించారన్నారు. ప్రపంచంలోనే తయారు కాని వస్తువు ఏదైనా ఉందంటే అది కేవలం రక్తం మే అన్నారు. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్





40వ పుట్టినరోజు సందర్భంగా చిరంజీవి స్ఫూర్తితో రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన యువకులు సందీప్, అరవింద్ లను అభినందించి, రక్త దానం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన నాయకులు కొల్లా శంకర్, భోగాది వెంకటేశ్వరరావు, కలిగినిడి ప్రసాద్, పులగం సుబ్బు, యాళ్ళ శిరీష, మెగా అభిమానులు ఊచా రాంబాబు (భుట్టో), నూతి రాంబాబు,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువశక్తి కోసం కుల ధ్రువ పత్రాలను అందజేయాలి

**కుత్బుల్లాపూర్ – మార్చి 27:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాపంగా ప్రారంభించిన రాజీవ్ యువ వికాసం పథకం బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ, ఇబిసి కేటగిరి నిరుద్యోగులకు సబ్సిడీలతో పాటు రుణాలు అందజేస్తుంది వాటికి కులం ఆదాయం ధ్రువ పత్రలు పొందుపరచాలి, 5 ఏప్రిల్ 2025 చివరి తేదీ ఉండడం వలన ధ్రువ పత్రలు అందజేయడంలో జాప్యం జరగకుండా అప్లై చేసుకున్న నిరుద్యోగులకు వెంటనే అందజేయాలని కుత్బుల్లాపూర్ డిప్యూటీ ఎమ్మార్వో మల్లికార్జున్‌కి తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్ యుఐవిద్యార్థి నాయకుడు సాయికుమార్ పంతుల వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదాయం ధ్రువపత్రంకి రేషన్ కార్డు లోకల్ ఐడి ఉన్న నిరుపేదలకు నోటరీ కంపల్సరీ అని నిబంధన నుండి వెసులుబాటు కల్పించాలని నిరుపేదలకు, నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాసం పథకం బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ, ఇ బిసి కేటగిరి నిరుద్యోగులకు సబ్సిడీలతో పాటు రుణాలు అందేలా కృషి చేయాలని కోరారు, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక నిరుద్యోగులకు సువర్ణ అవకాశం రాజీవ్ యువ వికాసం పథకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, సృజన, ఖలీల్, అభిజిత్ తదితరులు పాల్గొన్నారులి

# రంజాన్ ముస్లింలకు ఎంతో పవిత్రమైనది

**- పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ**





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 27:** పవిత్ర రంజాన్ మాసం పర్వదినంను పురస్కరించుకుని కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ బ్లాక్-ఎలో సీనియర్ నాయకుడు షేక్ చాంద్ పాషా ఆధ్వర్యంలో నిర్వహించిన "దవాత్-ఏ-ఇఫ్తార్" విందు కార్యక్రమంలో పిఎసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ రంజాన్ మాసం చాలా పవిత్రమైనదని, నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దెట్కవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. తెలంగాణకు ప్రత్యేకమైన "గంగా జమునా తెహజీబ్" మరింతగా పరిఢవిల్లాలని, రంజాన్ పండుగ ప్రజా జీవితాల్లో సుఖ సంతోషాలను అందించాలని అన్నారు. రంజాన్ మాసం మతసామరస్యానికి ప్రతీక అని, అందరూ కలసి మెలసి ఉండాలని, కుల, మతం, జాతి భేదం లేకుండా తెలంగాణ జాతి అంతా ఒకటే అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు

# నాగారపు జోగు గ్రామంలో వైద్య శిబిరం

**టేకులపల్లి మార్చి 27 నవభూమి ప్రతినిథి:** మండల పరిధిలోని గుత్తి కోయ గుంపు నాగారపు జోగు గ్రామంలో సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటుచేసి రక్త పరీక్షలు నిర్వహించి, చికిత్స, మందులు అందించారు. గ్రామస్తులతో ఏర్పాటు చేసిన అవగాహన శిబిరంలో వైద్యాధికారి డాక్టర్ కంచర్ల వెంకటేష్ మాట్లాడుతూ, మూఢనమ్మకాల మీద ఆధారపడకుండా, ఏమాత్రం అనారోగ్య సమస్యలు ఎదురైనా ప్రభుత్వ వైద్య సిబ్బందిని సంప్రదించి చికిత్సను తీసుకోవాలని కోరారు. మలేరియా, క్షయ, మహిళల్లో రక్తహీనత లోపం వల్ల వచ్చే అనర్ధాలు,

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్, ఎన్ఎంసి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు



**కుత్బుల్లాపూర్ – మార్చి 27:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప మిల్లెట్ ఏ ఇస్లామీయ జామియా మసీద్ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఈరోజు మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ గారు, ఎన్ఎంసి బీఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ గారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లీం సోదరులు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మిల్లెట్ ఏ ఇస్లామీయ జామియా మజీద్ కమిటీ ప్రెసిడెంట్ మొయినుద్దీన్ , జనరల్ సెక్రటరీ అబ్దుల్ ఖలీల్, కమిటీ సభ్యులు అబ్దుల్



సత్తార్, గౌసుద్దీన్, షేక్ వాజిద్, రెహమాన్, అబీద్, ముఖతర్, సిరాజ్, ఇస్మాయిల్, సోహెబ్, ఆసిఫ్ , ఆఫ్తాబ్, నాయకులు కుమార్ రెడ్డి,సాంబాశివా రెడ్డి, బిక్షపతి, శివ,రమేష్, యువకులు ప్రవీణ్, చరణ్, మైనార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# క్వారీల్లో అక్రమంగా డంప్ చేస్తున్న నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించండి

- సిపిఐ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ డిమాండ్

**కుత్బుల్లాపూర్ – మార్చి 27:(నవభూమి ప్రతినిధి)** గాజులరామారం లోని సర్వేనెంబర్ 305,307లలో ఉన్న క్వారీలను కబ్జాదారులు పోలీస్ అధికారులు, రెవెన్యూ అధికారులు అంటే భయం లేకుండా రాత్రి కాకుండా పగలు కూడా టిప్పర్లను పెట్టి చదును చేస్తున్నారని, వారిని వెంటనే పట్టుకొని శిక్షించాలని సిపిఐ నాయకత్వం నేడు మండల రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ మల్లికార్జున రావు కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.నెల క్రితం రెవెన్యూ అధికారులు, హైడ్రాధికారులు అక్రమంగా డంపు చేస్తున్న టిప్పర్లను పట్టుకొని జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్లో అప్పగించి సీజ్ చేసినప్పటికీ భూకబ్జాదారులు ఎటువంటి భయం లేకుండా నెల తిరగకముందే మళ్లీ రాత్రి కాకుండా, పట్టపగలు రెవెన్యూ కార్యాలయం ఎదురుగ నుంచి టిప్పర్లలో పెద్దపెద్ద బండరాలను తీసుకువచ్చి క్వారీలను పూడుస్తున్నారని, ఆ టిప్పర్లకు బండరాళు పడిపోకుండా ఎటువంటి రక్షణ లేదని ఒకవేళ అనుకోకుండా ఆ బండరాళ్లు కింద పడితే మరణించే పరిస్థితి కూడా ఉన్నదని, అలాంటి వారిపై రెవెన్యూ



అధికారులు చుట్టపు చూపుగా చిన్న చిన్న సెక్షన్లు వేసి చేతులు దులుపుకుంటే సరిపోదని వెంటనే వారి పైన కఠినమైన శిక్షలు వెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిన్న టిప్పర్లు వాటి వీడియోలను మరియు టిప్పర్ నెంబర్లను కూడా వినతిపత్రంతో జతపరచడం జరిగింది. రానున్న రోజుల్లో హైడ్రా ప్రజావాణిలో కూడా ఫిర్యాదు చేస్తామని సిపిఐ నాయకులు అన్నారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి సదానంద్, సిపిఐ నాయకులు రవి, సామెల్, ప్రభాకర్, జంబు, కార్తీక్ పాల్గొన్నారు

# డెక్కన్ క్రానికల్ బిల్డింగ్ నుండి ఆస్తి పన్ను వసూలు



**అల్వాల్ ,నవభూమి ప్రతినిధి, మార్చ్ 27:** అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని దక్కన్ క్రానికల్ బిల్డింగ్ వారి నుండి 14 లక్షల రూపాయల చెక్కును అందుకున్న డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరెడ్డి. 202- 25 ఆర్థిక సంవత్సరపు ప్రాపర్టీ టాక్స్ రాయితీతో చెల్లించుటకు మూడు రోజులు ఉన్నందున దానిని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరిన శ్రీనివాస్ రెడ్డి అల్వాల్ సర్కిల్ వారి టార్గెట్ 36 కోట్లు కాగా ఇప్పటివరకు 32 కోట్లు వసూల్ చేయ గలిగామని ఇదంతా సిబ్బంది కృషితోనే సాధించగలుగుతామని ధీమాతో ఉన్నామని తెలియపరిచారు ఈ కార్యక్రమంలో ఏఎంసి నరసింహారెడ్డి సూపర్డెంట్ స్వామి నారాయణ సాయికుమార్ సిబ్బంది పాల్గొన్నారు

# ప్రభుత్వ భూములు కబ్జా చేసే ఊరుకునేది లేదు: హైడ్రా కమిషనర్ రంగనాథ్

**రాజేంద్రనగర్ నవభూమి ప్రతినిధి మార్చ్ 27-** శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో తొండుపల్లి సమీపంలో రెండున్నర ఎకరాల భూమిని కబ్జా చేసిన గుర్తుతెలియని వ్యక్తులు గురువారం రోజున హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యవేక్షించారు తొండుపల్లి సర్వేనెంబర్ 108 రెండున్నర ఎకరాల భూమి కబ్జాకు గురైంది హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ కబ్జాకు గురిచేసిన భూమిని అటువంటి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసు పెడతామని అన్నారు గొల్లపల్లి వైపు వెళ్లే రోడ్డు మార్గంలో స్మశాన వాటికలో ఉన్న బోర్డింగ్ త్వరలో తొలగిస్తామని సూచించారు రాష్ట్రంలో ఎక్కడైనా భూకబ్జాదారులు భూమిని కబ్జా చేసి వెంచర్లు చేస్తే వారిపై కఠినమైన చర్యలు ఉంటాయని అన్నారు

# శ్రీవృద్ధి ఎంక్లేవ్‌లో అధికారులతో కలిసి పర్యటించిన రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్- మార్చి 27:(నవభూమి ప్రతినిధి)** నియోజక వర్గం పరిధిలో గాజులరామారం, శ్రీ వృద్ధి ఎంక్లేవ్ బాలాజీ లేఔట్ లో అధికారులతో కలిసి పాదయాత్ర చేసిన బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి తదితరులు.పాల్గొన్నారు

# ఉపాధి హామీ కూలీలకు డ్రింక్స్ పంపిణీ చేసిన జక్కుల రాంబాబు

**అశ్వారావుపేట రూరల్ మార్చి 27 నవభూమి:** అశ్వారావుపేట మండలం నారాయణపురం గ్రామానికి చెందిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి కూలీలకు సుమారు 100 మంది కూలీలకు కూల్ డ్రింక్ మరియు ఓఆర్ఎస్ ప్యాకెట్స్ ను ఆ గ్రామానికి చెందిన జక్కుల రాంబాబు పంపిణీ చేయడం జరిగింది. జక్కుల రాంబాబు మాట్లాడుతూ ఎండల తీవ్రత ఎక్కువగా ఉంది ప్రతి ఒక్కరూ చాలా జాగ్రత్తగా ఉండాలి అని వడిదెబ్బ తగిలే అవకాశం ఉంది కనుక చర్యలు తీసుకోవాలి కార్యక్రమంలో భాగంగా నాకు తోచిన విధంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశానని, ఈ కార్యక్రమమే కాదు ప్రజా అవసరాల నిమిత్తం ఏ కార్యక్రమం చేయడానికి అయినా ఈ జక్కుల రాంబాబు ప్రజలకు అందుబాటులో ఉంటాడు

# సామాజిక న్యాయ మాసంగా ఏప్రియల్ నెలను ప్రకటించాలి

**కుత్బుల్లాపూర్ - మార్చి 27:(నవభూమి ప్రతినిధి)** ఈ నెల భారత దేశానికి గొప్ప నాయకులను అందించిన ఉత్తమమైన నెల భరత దేశానికి పండగ నెల, ఎలానో చుదాం.ఈ నెల, భారత దేశానికి రాజ్యాంగం అందించిన ప్రపంచ మేధావి ప్రపంచ జ్ఞాన సూర్యుడు , పనికిరాని మూఢ నమ్మకాలు నడ్డి విరిచి ప్రతి ఒక్కరికి ఒక్క ఓటు అని ప్రపంచానికి మార్గదర్శి నిలిచిన డా:బి.ఆర్.అంబెద్కర్ కి జన్మనిచ్చిన నెల, జన్మించిన రోజు ఏప్రిల్ 14ఈ నెల, భారత దేశం మొదటి ఉప ప్రధాని గొప్ప పరిపాలన దక్షుడు అగ్రవర్ణాల ఆగడాలను ధిక్కరించిన భారత ధిక్కార స్వరం నిమ్న వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు పోరాటం చేసిన డా:బాబు జగ్జివన్ రావుకు జన్మనిచ్చిన నెల, జన్మించిన రోజు ఏప్రిల్ 05ఈ నెల, అక్షరం కొందరిది కాదు అందరిదీ కావాలని అకాక్షించిన, ఆచరించిన భారత దేశ సామాజిక తొలి విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే జన్మనిచ్చిన నెల, జన్మించిన రోజు ఏప్రిల్ 11ఈ నెల, తెలంగాణ ప్రాంతంలో పేట్రేగిపోతున్నా భూస్వామ్య వ్యవస్థను రూపుమాపడనికి తెలంగాణ రైతాంగ పోరాటానికి పురుడు పోసిన అడవి బిడ్డ, జల్, జంగల్, జమీన్ అని నినదించిన కొమరం భీం జన్మనిచ్చిన నెల,



జన్మించిన రోజు ఏప్రిల్ 22 చిరిగిన చొక్కా అయిన వేసుకో కానీ మంచి పుస్తకం కొనుక్కో అని, విధవ పునర్వివాహాలు చేసిన, బాల్య వివాహలను అడ్డుకున్న సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు జన్మించినది 16వ తారీఖున.

ఇంత మందికి జన్మనిచ్చిన ఇంత గొప్ప మహత్తరమైన నెలను ఏప్రియల్ ఫూల్ నెలగా కాకుండాపండగా నెలగా జరుపుకోవాలని కోరుతున్నాము.

ఇది నిమ్న, దళిత, వెనుకబడిన వారందరికోసం పాటు పడ్డ మహనీయులు పుట్టిన మాసం. అందుకే మనం ఈ నెలను" సామాజిక న్యాయమాసంగా జరుపుకుందాం. అధికారికంగా సామాజిక న్యాయమాసంగా ప్రకటించాలని ప్రభుత్వాన్న. మధుబాబు చికిలే సామాజిక వేత్త అన్నారు

# ఇంటి తాళాలు పగులగొట్టి చోరీలకు పాల్పడుతున్న ఓ పాత నేరస్తుడి అరెస్టు

- 20లక్షల రూపాయలు విలువ చేసే,విలువైనా బంగారు ఆభరణాల స్వాధీనం
- దొంగ తనం కేసు ఛేదించిన పోలీసులకు డిసిపి రివార్డులు అందజేశారు








**కుత్బుల్లాపూర్ - మార్చి 27 (నవభూమి ప్రతినిధి)** ఇంటి తాళాలు పగులగొట్టి చోరీలకు పాల్పడుతున్న ఓ పాత నేరస్తుడిని అరెస్ట్ చేసి అతడి నుండి వద్ద 20 లక్షల రూపాయల విలువైన ఆభరణాలను బాచుపల్లి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా బాలానగర్ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీసీపీ కె.సురేష్ కుమార్ వివరాలు వెల్లడించారు. బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధి ప్రగతి నగర్ కాకతీయ హిల్స్ లోని ఓ అపార్ట్మెంట్లోని ఫ్లాట్ లో ఈ నెల 22వ తేదీన డోర్ తాళం పగులగొట్టి చోరీకి పాల్పడినట్లు ఫిర్యాదు అందటంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. అందులో భాగంగా పాత నేరస్తుడు మహమ్మద్ నాసర్ ను అదుపులోకి తీసుకొని విచారించారు. నాసర్ రెండవ భార్య, చోరీకి గురైన ఇంటి యజమానురాలు స్నేహితురాలు కాగా, నిత్యం ఆమె బంగారు ఆభరణాలు ధరిస్తూ కనిపించడంతో చోరీకి పన్నాగం పన్నాడు. ఈ నెల 22వ తేదీన ఆ ఇంట్లో ఎవరూ లేరని తెలుసుకున్న నాజర్, ఇంటి తాళాలు పగులగొట్టి లోనికి ప్రవేశించి బీరువాలో దాచి ఉంచిన 25 తులాల బంగారు ఆభరణాలు, 15 తులాల వెండి గొలుసులు ఎత్తుకొని వెళ్లి, తన రెండవ భార్య శోభకు ఇచ్చాడు. వాటిని 26వ తేదీన విక్రయించేందుకు యత్నిస్తుండగా పోలీసులు అదుపులోకి తీసుకొని, అతని వద్ద నుండి చోరీకి గురైన బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. నాసర్ గతంలో ఆరు కేసులలో జైలుకు వెళ్ళగా, అతడి పై పిడి యాక్ట్ సైతం విధించామని, జైలు నుండి విడుదల అయిన తన ప్రవర్తన మార్చుకోకుండా చోరీకీ పాల్పడ్డాడని డీసీపీ తెలిపారు . నిందితుడు నాసర్, అతడి భార్యను ఇద్దరినీ రిమాండుకు తరలిస్తున్నట్లు డీసీపీ తెలిపారు. కేసు ఛేధనలో ప్రతిభ కనబరిచిన పోలీసులకు డీసీపీ రివార్డులు అందజేశారు.

# పేదప్రజలకు అండగా ఉంటా : కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్- మార్చి 27:ఫోనవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా నియోజకవర్గం ప్రజలను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు..అనంతరం పలు ఆహ్వానాలు,వినతి పత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. నియోజకవర్గం ప్రజల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మన కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీనవర్గాలకు అండగా ఉంటుందన్నారు.నియోజకవర్గం అభివృద్దే నా



ఆకాంక్ష అన్నారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, యువజన నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు పాల్గొన్నారు

# కూకట్‌పల్లిలో కోర్టు సినిమా కథానాయక శ్రీదేవి సందడి

## నూతనంగా అప్పో ఎఫ్ 29 సిరీస్ మొబైల్‌ను ఆవిష్కరించిన నటి శ్రీదేవి






**కూకట్‌పల్లి, మార్చి 27, (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లిలో వర్ధమానటి 'కోర్టు సినిమా' కథానాయక శ్రీదేవి గురువారం సందడి చేసింది. జేఎన్టీయూ రోడ్డులోని సంగీత మొబైల్స్ షాపులో నూతనంగా అప్పో ఎఫ్ 29 సిరీస్ మొబైల్ ఆవిష్కరణకు ఆమె పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొబైల్ ను కొని తన తల్లికి అందజేయనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం నూతనంగా విడుదలైన మొబైల్ ద్రవ పదార్థాలలో పొరపాటున పడిపోయిన ఎలాంటి నష్టం జరగదన్నారు. కూల్ డ్రింక్, పాలు, కాఫీ, నీటిలో మొబైల్ ను వేసి, తెలిపే వీడియోలు ప్రత్యక్షంగా నటి ప్రదర్శించింది. ఈ తరహా ఫోన్ తనను బాగా ఆకట్టుకుందని, తల్లికి కొనుగోలు చేశానని, అందరూ కూడ మొబైల్ కొనుగోలు చేయాలనీ తెలిపారు. అనంతరం అభిమానులకు అభివాదం చేస్తూ వారి కోరిక మేరకు చిత్రంలోని పాటకు నృత్యం చేసి అలరింపజేశారు

# ఇఫ్తార్ పార్టీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్-మార్చి:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని చింతల్ హెచ్ఎంటి మెయిన్ గ్రౌండ్ మజీద్-ఇ-సభ -నూర్-ఇ-హబీబ్ లో సయ్యద్ ఖాజా ఖాద్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ పార్టీలో మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్ ముస్లిం సోదరులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక ప్రార్ధనలు చేసి ముస్లిం సోదరులకు ఖర్జూరతో ఉపవాస దీక్షను విరవింపచేస్తూ వారికి పవిత్ర రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ రంజాన్ పండుగ మత సామరస్యానికి ప్రతీక అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం ప్రజలు ఉపవాస దీక్షలు ఎంతో భక్తి శ్రద్ధలతో పాటిస్తారని కొనియాడారు. అల్లా ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరికీ ఉండాలని కోరారు..ఈ కార్యక్రమంలో సయ్యద్ ఖాజా ఖాద్రి, సయ్యద్ గౌస్ ఖాద్రి, మహమ్మద్ ఖాజా మియా, మహమ్మద్ అలీ నవాజ్, సయ్యద్ కమృన్, సయ్యద్ ఫైజ్, సయ్యద్ ఫరహాన్, మహమ్మద్ సమీ గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు





# నిజాంపేటలోని ట్రాఫిక్ సమస్యను పరిష్కరించండి




**కుత్బుల్లాపూర్ - మార్చి 27:(నవ భూమి ప్రతినిధి)** భారతీయ జనతా పార్టీ నిజాంపేట అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో నిజాంపేటలో వాహనదారులు ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని మియాపూర్ టాఫిక్ పోలీస్ స్టేషన్లో వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ నిజాంపేట కార్పొరేషన్ గా ఏర్పడిన తర్వాత ఇక్కడున్న టౌన్ ప్లానింగ్ అధికారుల ముందు చూపు లేకపోవడం కాసులకు కక్కుర్తి పడి ఇష్టానుసారంగా పర్మిషన్ ఇవ్వడం ద్వారా నిజాంపేట రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్ సదుపాయం లేకుండా ఎన్నో కమర్షియల్ బిల్డింగ్స్ వెళ్ళడం జరిగిందని నిజాంపేట కమాన్ నుండి డిమార్ట్ వరకు రోడ్డుపైన వివిధ వర్తక షాపులతో పాటుగా రోడ్డుకి ఇరువైపులా ఉన్న షాపుల దగ్గరికి వచ్చే కస్టమర్స్ రోడ్డుపైన పార్కు చేయడం ద్వారా వాహనదారులు అనేక ఇబ్బందులకు గురి కావడమే కాకుండా ఈ యాక్సిడెంట్లు కూడా అవుతున్నాయని రాజీవ్ గృహకల్ప, బండారి లేఔట్ ,ప్రగతి నగర్ కు వెళ్లడానికి నిజాంపేట పాత గ్రామపంచాయతీ రోడ్డును



వాహనదారులుఎక్కువగా ఉపయోగించు కుంటున్నారని ఆ దారిలో షాపులు రోడ్డు ఇరువైపులా ఆక్రమించి వ్యాపార కార్యక్రమాలను నిర్వహిస్తున్నందున ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని కావున పైన తెలిపిన విధంగా రోడ్లను ఆక్రమించిన షాపులను తొలగించి రోడ్డుపైన పార్కు చేసిన వాహనదారులు పైన తగిన చర్యలు తీసుకోవాలని అలాగే ఎన్నారై కాలేజ్ రోడ్డును అదేవిధంగా పాత గ్రామపంచాయతీ రోడ్డును వన్ వేగా రూపొందించాలని మియాపూర్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రశాంత్ని కోరడం వారు స్పానుకులంగా స్పందించడం జరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి దాసి నాగరాజు, సీనియర్ నాయకులు సచిన్ శ్రీనివాస్ గుప్తా వెంకటేష్ ముదిరాజ్ పాల్గొన్నారు

# ప్రీమియర్ పర్యటనలో ఆవిష్కృతమైన హైదరాబాద్, సౌత్ ఆస్ట్రేలియా మధ్య విశిష్ట బంధం

**హైదరాబాద్, 27 మార్చి ( నవభూమి ):** సౌత్ ఆస్ట్రేలియా ప్రీమియర్ పీటర్ మాలినౌస్కాస్ హైదరాబాద్ పర్యటనలో భాగంగా పలువురు టెక్నాలజీ ఆవిష్కర్తలతో భేటీ అయ్యారు. వీరిలో పలువురు సౌత్ ఆస్ట్రేలియా యూనివర్సిటీల పూర్వ విద్యార్థులు, అలాగే వాణిజ్య భాగస్వాములు కూడా ఉన్నారు. ప్రీమియర్ హోదాలో హైదరాబాద్‌లో తొలి పర్యటనలో భాగంగా స్టడీఅడిలైడ్ కార్యక్రమంలో %వీతీ%. మాలినౌస్కాస్ కీలకోపన్యాసం ఇచ్చారు. సౌత్ ఆస్ట్రేలియా యూనివర్సిటీలు మరియు భారతీయ వ్యాపార దిగ్గజాల మధ్య భాగస్వామ్యాలపై ఈ సందర్భంగా ప్యానెల్ డిస్కషన్లు నిర్వహించారు. హైదరాబాద్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ డీన్ ప్రొఫెసర్ జీవీఆర్‌కే ఆచార్యులు, ఒన్నెస్ క్రయోజెనిక్స్ వ్యవస్థాపకుడు సీఈఓ డాక్టర్ రామ్ కె. ఆలూరు, రీసెర్చ్‌శాట్ వ్యవస్థాపకుడు రవితేజ దుగ్గినేని తదితరులు ఇందులో ప్యానెలిస్టులుగా వ్యవహరించారు. ఒన్నెస్ సంస్థ రాకెట్ల కోసం అధునాతన కాంపోజిట్ ఇంధన ట్యాంకులను తయారు చేస్తున్న భారతీయ అంకుర సంస్థ. రీసెర్చ్‌శాట్ అనేది అడిలైడ్‌లో ఏర్పాటైన స్పేస్-టెక్ స్టార్టప్ దుగ్గినేని, యూనివర్సిటీ ఆఫ్ అడిలైడ్ పూర్వ విద్యార్థి కాగా ప్రొఫెసర్ ఆచార్యులు, ఫ్లిండర్స్ యూనివర్సిటీ పూర్వ విద్యార్థి మరియు యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ డీన్‌గా ఉన్నారు. "సౌత్ ఆస్ట్రేలియా ఎకానమీ పరివర్తన చెందుతోంది. హెల్త్, పునరుత్పాదక ఇంధనం, స్పేస్, వ్యవసాయం, క్రిటికల్ టెక్నాలజీస్ వంటి పరిశ్రమలు పుంజుకుంటున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ప్రజల మధ్య బంధాలను బలోపేతం చేయడంలో విద్య కీలకపాత్ర పోషించగలదు. మా పరిశ్రమలు, విద్యా సంస్థలు, పూర్వ విద్యార్థుల మధ్య పటిష్టమైన బంధాలు ఉండటం ఇందుకు




నిదర్శనం. హైదరాబాద్ తరహాలోనే సౌత్ ఆస్ట్రేలియా కూడా నవకల్పనలపై ప్రధానంగా దృష్టి పెడుతోంది" అని ప్రీమియర్ పీటర్ మాలినౌస్కాస్ తెలిపారు."హైదరాబాద్ సహా భారతదేశవ్యాప్తంగా విద్యార్థులకు అడిలైడ్ ఆకర్షణీయమైన ఎంపికగా ఉంటోంది. సౌత్ ఆస్ట్రేలియా యూనివర్సిటీలు కృత్రిమ మేథ, డేటా సైన్స్, సైబర్‌సెక్యూరిటీ, రెన్యూవబుల్ ఎనర్జీ వంటి అత్యధికంగా డిమాండ్ ఉన్న ప్రోగ్రాంలను అందిస్తున్నాయి. 2026లో సరికొత్తగా అడిలైడ్ యూనివర్సిటీని సౌత్ ఆస్ట్రేలియా ప్రారంభించనుంది. ప్రధానంగా కొత్త ఆవిష్కరణలపై దృష్టి పెడుతున్నందున రెండు ప్రాంతాల మధ్య పటిష్టమైన సంబంధాలు ఉన్నాయి. ఆస్ట్రేలియన్ ఇనిస్టిట్యూట్ ఫర్ మెషిన్ లెర్నింగ్, టోన్స్లీ ఇన్నోవేషన్ డిస్ట్రిక్ట్, లాట్ ఫోర్టీన్ ప్రెసింక్ట్‌లకు అడిలైడ్ కేంద్రంగా ఉంది. భారత్‌తో వ్యాపార, విద్యా సంబంధాలను మరింత బలోపేతం చేసుకునే క్రమంలో హైదరాబాద్‌లోని కార్యక్రమాల తర్వాత ముంబై సందర్శనతో ఈ బృందం యొక్క భారత పర్యటన ముగుస్తుంది.

# శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం పంచాంగం

## ఆవిష్కరించిన పుష్పగిరి పీఠాధిపతులు విద్యాశంకర భారతీ స్వామి

**కుత్బుల్లాపూర్- మార్చి 27:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం సూరారం కాలనికి చెందిన శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన శ్రీ విశ్వావసు నామ సంవత్సరం పంచాంగాలను పుష్పగిరి పీఠాధిపతులు జగద్గురు శ్రీ అభినవోద్దండ విద్యాశంకర భారతీ స్వామి వారు 27వ తేది గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పుష్పగిరి పీఠాధిపతులు జగద్గురు విద్యాశంకర భారతీ స్వామి వారు మాట్లాడుతూ పంచాంగాలు భారతీయ శాస్త్రీయ పరిజ్ఞానానికి, సనాతన ధర్మ మార్గానికి ప్రతీకలని అన్నారు. విశ్వావసు నామ సంవత్సరం లో రాష్ట్రంలో ప్రజలు నిర్భయంగా జీవనం గడపాలని, ప్రజలంతా కలిసిమెలిసి ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ తమ సంఘం ద్వారా ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు కూడా చేపడుతున్నామని పేర్కొన్నారు. పుష్పగిరి పీఠాధిపతులు జగద్గురు శ్రీ అభినవోద్దండ విద్యాశంకర భారతీ స్వామి వారి జన్మదినం సందర్భంగా స్వామి వారికి చిత్రపటాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో సలహాదారులు సర్వేపల్లి రమేష్ కుమార్, గడ్డం రాంబాబు, నిట్టల సుబ్రహ్మణ్య స్వామి, రామడుగు రామకృష్ణ శాస్త్రి, శివ భాస్కర్,





నాగమోహన్, అచ్యుతుని రాజీ ఫణీంద్ర, మాలతి శ్రీనివాస్, రేఖాజ్యోతి, సుబ్బలక్ష్మి, చంద్రశేఖర్ ప్రభృతులు పాల్గొన్నారు

## ఆస్తి పన్ను ప్రభుత్వం ఇచ్చిన వన్ టైమ్ సేటిల్‌మెంట్ స్కీమ్ సద్వినియోగం పర్చుకోవాలి





**కుత్బుల్లాపూర్ - మార్చి 27:(నవభూమి ప్రతినిధి)** దుందిగల్ మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర్ నాయక్, ఆస్తిపన్ను వసూల్లో భాగంగా మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల యందు టాక్స్ కలెక్షన్ సరళని పరిశీలించినారు, ముఖ్యంగా ఆస్తి పన్ను బకాయిలపై విధించబడిన వడ్డీలో 90% మాఫీ చేస్తూ, ఆస్తి పన్ను బకాయిదారులందరికీ వెసులుబాటు కల్పిస్తూ, అన్ని మున్సిపాలిటీలలో ఈ అవకాశం వర్తించేలా ఓటిఎస్ స్కీం వన్ టైమ్ సెటిల్ మెంట్ స్కీ ఉన్నదని ఈ అవకాశం 31.03.2025 వరకు మాత్రమే అమలులో ఉంటుంది. ఆస్తి పన్ను బకాయిలు ఉన్నవారందరు మొత్తం ఆస్తి పన్నులు వెంటనే చెల్లించి ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా సూచిస్తూ మరియు ఇదివరకే బకాయి ఆస్తి పనులు వడ్డీతో సహా చెల్లించిన వారికి బకాయి వడ్డీ పై 90% మాఫీ చేయబడిన అమౌంటు రాబోయే ఆర్థిక సంవత్సరానికి అడ్వాన్స్ టాక్స్ కింద సర్దుబాటు చేయడం జరుగుతుందని ఈసువర్ణ అవకాశాన్న పట్టణ ప్రజలందరూ ఉపయోగించుకోవాలని కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్ జి ప్రభాకర్, మున్సిపల్ మేనేజర్ బి లక్ష్మయ్య, వార్డ్ ఆఫీసర్స్, బిల్ కలెక్టర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## జైబాపు జైభీమ్ జై స్విచాన్ సన్నాహక సమావేశంలో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు కొలను హనుమంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ - మార్చి 27:(నవభూమి ప్రతినిధి)** ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సూచనల మేరకు నిర్వహిస్తున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం లో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి సూచనల మేరకు ఈ రోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125గాజుల రామారం డివిజన్ అధ్యక్షులు ఎండి లాయక్ మరియు 128చింతల్ డివిజన్ అధ్యక్షులు పండరి రావు అద్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్సన్నాహక సమావేశం కార్యరామం ఉషోదయ కాలనీ కమిటీ హాల్ లో నిర్వహించారు ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు డా!.అవిజె జేమ్స్ ,సిద్దనోల సంజీవ రెడ్డి,బోయిని వెంకటేష్ ,లక్మా రెడ్డి,షైక్ అహమ్మద్ ,నాగరాజ్ ,సతీష్ గఫ్ఫార్ అనిల్ రెడ్డి ,మరియు మహిళ కాంగ్రెస్ నాయకురాలు బాల్నే లలిత ,నాగమణి ,రెహానా బేగం శ్రీలత ,కార్యకర్తలు పాల్గొన్నారు

## లోటస్ ల్యాప్ విద్యార్థుల ఘన విజయం, ఒక ఆదర్శ పరీక్ష!

లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్, దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్ మేనేజ్‌మెంట్ అత్యుత్తమ విద్యా ప్రమాణాలను స్థాపించేందుకు 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు ఉన్న విద్యార్థులకు 10వ తరగతి %ూజ% ఇంగ్లీష్ భాషా పరీక్షను విజయవంతంగా నిర్వహించింది. ఈ వినూత్న చర్య విద్యార్థులలో గాఢమైన ఉత్సాహం, సాహసం మరియు సృజనాత్మకతను వెలికితీసింది.

**పరీక్షా నిర్వహణ విద్యార్థుల ప్రదర్శన**

విద్యార్థులు 10వ తరగతి ప్రశ్నాపత్రాన్ని అందుకున్న వెంటనే ఎంతో ఆసక్తితో చదవడం ప్రారంభించారు. "బాలిక విద్య", "సైబర్ భద్రత" వంటి కీలక అంశాలపై లోతైన అవగాహనతో తమ ఆలోచనలు, భావాలను వ్యక్తపరచి, పరీక్షను మరపురాని అనుభవంగా మార్చారు. 180 మందైన లోటస్ గోల్డ్ విద్యార్థులు ధైర్యంగా పరీక్షను రాసి తమ ప్రతిభను నిరూపించారు.

ఫలితాల్లో మెరుపులు:

**9వ తరగతి:**
మాస్టర్ సంగి శ్రీ రిత్విక్ - 95%
మాస్టర్ ఎ. శ్రీకర్ - 93%

**8వ తరగతి:**
కుమారి ఆర్. లక్ష్మి శ్రావణి - 67%
మాస్టర్ వి. వివేక్ సాగర్ - 65%

7వ తరగతి:
కుమారి పి. ఇప్సిత - 90%
కుమారి రాజ కుమారి. ఎం - 83%

6వ తరగతి:
మాస్టర్ ఎం. జైప్రీత్ - 87%
మాస్టర్ యు. ద్విగ్నేష్ - 80%

5వ తరగతి:
మాస్టర్ టి. కార్తికేయ - 90%
మాస్టర్ జి. విశాల్ - 88%

**ప్రముఖుల అభినందనలు : ప్రేరణ**

లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ చైర్మన్ డా. కొమటిరెడ్డి గోపాల్ రెడ్డి, ఈ విజయం ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల కృషిని అత్యంత అభినందిస్తూ, వారి ఉత్తమ ప్రయత్నాలను వెలికితీశారు. ఆయన మాట్లాడుతూ, "ఇలాంటి వినూత్న, మోడల్ పరీక్షలు విద్యా వ్యవస్థలో మరింత నమ్మకం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి. మన పిల్లలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అందరూ ఒకటై, స్ఫూర్తిదాయకమైన మార్గదర్శకత్వాన్ని కొనసాగించాలి" అని తెలిపారు. ఇందులో, వైస్ ప్రిన్సిపాల్ మాధవి గారు కూడా విద్యార్థుల ప్రగతిని, ఉపాధ్యాయుల అంకితభావాన్ని మరియు తల్లిదండ్రుల సానుకూల పాత్రను ప్రత్యేకంగా అభినందించారు. విద్యా నిపుణులు తెలిపినట్టుగా, ఇలాంటి మోడల్ పరీక్షలు విద్యార్థులలో ఆలోచనాత్మకత, సృజనాత్మకతను, మరియు సమగ్ర అభివృద్ధిని ప్రేరేపిస్తాయి. ఇది భవిష్యత్ తరాలకు విద్యలో కొత్త దిశను, విశ్వాసాన్ని అందించే ఒక శక్తివంతమైన మైలురాయి గా నిలుస్తుందని చెప్పారు.

భవిష్యత్ మార్గదర్శకత్వం ఈ విజయదాయక ప్రయత్నం విద్యా రంగంలో ఒక స్ఫూర్తిదాయక ఉదాహరణగా నిలుస్తూ, పిల్లలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అందరూ కలిసి సృష్టించే ఈ మార్పు, భవిష్యత్ తరాలకు మార్గదర్శకత్వాన్ని అందిస్తుంది. మన సమాజం, విద్యా రంగం ఈ స్ఫూర్తిదాయక విజయాన్ని స్వీకరించి, మరింత శ్రేష్ఠతను సాధించేందుకు కృషి చేయాలి.

























## రాజీవ్ యువ వికాసం పథకం ఆదాయం, కుల ధ్రువీకరణ పత్రాలను అందించాలి







**కుత్బుల్లాపూర్ - మార్చి 27:(నవభూమి ప్రతినిధి)** టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి సూచనల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకులకు అండగా ఉండడానికి ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన రాజీవ్ యువ వికాసం పథకం కొరకు అవసరమైన ఆదాయము కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడంలో జాప్యం జరగకుండా చూడాలని,దరఖాస్తు చేసుకున్నవారికి విలయినంత తొందరగా వాటిని అందించాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని దుండిగల్ తహశీల్దార్ కి,బాచుపల్లి తహశీల్దార్ కి కుత్బుల్లాపూర్ తహశీల్దార్ కి వినతిపత్రం అందచేసిన కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి,నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి,కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, ఓబీసీ సెల్ రాష్ట్ర జాయింట్ కో ఆర్డినేటర్ భరత్ గౌడ్,జక్కుల మల్లేష్,పరశురాం గౌడ్, ధర్మారెడ్డి,శ్రీనివాస్,దుండిగల్ మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతకింది సురేష్,జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి చిరంజీవి,